

"ప్రవరాఖ్యుడ"ని పేరెన్నిక గన్నాడు ఓ చూడ చక్కని చిన్నవాడు. . . మరి . . . నిరంతరం మంచివాడు. అతనే చంద్రం. . . ఈ కథా నాయకుడు! కాని వచ్చిన చిక్కేమిటంటే అందరూ కథానాయకుల్లా ( సినిమాలోనైతే ఆఖరికి బాత్‌రూం సీనులోనైనా సరే ఎంచక్కా ప్రేక్షకుల్నందర్నీ ఆకట్టుకుంటారు. . . మైమరిపిస్తారు, మరి వహ్వా శభాష్! అనిపించుకుంటారు ) కాకుండా 'ఎక్కడున్నావే గొంగళీ అంటే, నువ్వేసినచోటనే!' అనేంత బుద్ధికుశలుడు. ఇంతకీ చెప్పవచ్చేదేమంటే, ఈ హీరో చంద్రంలో 'ఎక్సయిటింగ్ ఎలిమెంట్స్' బొత్తిగా నాస్తి!

సరే. ఆ చూడచక్కని చంద్రమేమో యూనివ

# ప్రేమించి చూడు

అప్పటికే అప్రతిభుడైన చంద్రం నోరుకూడా తడారిపోవడంతో, గుటకలు మింగడం కూడా కాని పనైతే . . . 'ఉన్నపాటున మాయమైతే ఎంత బావుణ్ను' అనుకున్నాడు. సెక్షనులో మిగతావారంతా, ఇంకా విశృంఖలంగా చంద్రం వంకే గుచ్చిగుచ్చిచూట్టం మొదలెట్టారు.

'అంతా అబద్ధం . . . వచ్చిమోసం!' అని గట్టిగా ఎలుగెత్తి అరుద్దామనుకున్నాడు. ప్రకాశంగా మాత్రం ఎంతో కష్టంమీద "నాకు దొరికింది. . ." అన్నాడు అసంకల్పంగానే.

"దొరికిందిట! . . . ఎక్కడా! ఆ టెండెన్సు రిజిస్టరుండే బల్లమీదా! . . . ఎంత నీచంగా ప్రవర్తించారండీ, చేసింది చాలక ఇంకా అబద్ధాలు కూడానూ..." దొరికిందే ఛాన్సని తన ఇష్టం వచ్చినట్లు ఎడాపెడా అంటేస్తూంది సావిత్రి. అప్పటికి తీరిగ్గా తేరుకున్న సూపర్నెంటు — "మిస్టర్ చంద్రం. . . అలా చూస్తారేం . . . జవాబు చెప్పండి" అన్నాడు స్వరాన హేళన దాగనంటున్నా.

"లేదండీ . . . ఇందాకేమో . . ." పద సంపుటి ఇంకా ముగియనేలేదు — "ఏది లేదు. . . నా కర్చీఫ . . . అదేం . . . తమరి వేళ్లను చుట్టుకుని . . . ఇంకా చేసింది చాలక సంగనాచిలా సంజాయిషీలుకూడాను . . . హయ్యో, ఎంత ధైర్యమండీ మీకు!" అంది సావిత్రి కోపాన్నంతా చూపులలో వెలిబుచ్చుతూ.

"మిస్టర్. చంద్రం" అన్నాడు సూపర్నెంటు తీవ్రంగా — "గ్రాడ్యుయేట్‌వి నువ్వు . . . ఎంతో యోగ్యుడవనుకున్నాను . . . సిగ్గెగ్గులను కూడా పాటించవని ఇప్పుడు తెలుస్తూనే ఉంది. . . నీ మీద తగినచర్య తీసుకోవలసి ఉంటుంది. . . కాని ఇది ఫస్ట్ టైంగా భావించి వదిలిపెడుతున్నాను. — ఆ హేండ్ కర్చీఫ్ ఆమెకిచ్చి అపాలజీ అడుగు. . . ఊఁ!" అన్నాడు.

సూపర్నెంటుగారి ఏకవచన ప్రయోగంతో తన పరువు ఎంత అడుగంటి పోయింది తేటతెల్లమయితే— చంద్రానికి ఏడుపు మినహా అంతా అయిపోయినట్టే. దగ్గరగా వెళ్ళి, ఆ కర్చీవు ఆమె బల్లమీద పెట్టి గిరుక్కున వెనుదిరిగి బయటకు వెళ్ళిపోయాడు. ఉక్రోషంతో ఎర్రగా పొంగిపోయిన ముఖంతో, పెద్ద పెద్ద అంగలువేసుకుంటూ.

అభిమానం దెబ్బతినడంతో, వ్యధితహృదయంత తన రూమ్ చేరుకున్నాడు చంద్రం. 'ఛా . . . ఎంత నగుబాటుపాలైంది తన బ్రతుకు! — అయినా తను అంత అనాలోచితంగా ఆ తుచ్ఛమైన గుడ్డపేలికనే ముట్టాలా! పైగా అది ఒక స్త్రీదని గ్రహించికూడా . . . హు . . . ప్చ్ . . . ఇప్పుడు ఏడిస్తే మాత్రం ప్రయోజనం?' అనుకుంటూ ఒక దీర్ఘ నిశ్వాసం వదిలాడు. 'స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః' అని అన్నా రిందుకేగామోసు! ఎంతలో ఎంత నాటకం నడిపింది! . . . ఎంత నటన! — అయినా ఆ అమ్మాయికి తనేమి అపకారం చేశాడని . . . కనీసం కన్నెత్తి అయినా అటు చూడడే — ఎందుకు తనమీద ఈ అపూర్వద్వేషం . . . తన్నవమానించి ఏమి సాధించాలని? . . . ఇంక ఆఫీసుకు ఏ ముఖం పెట్టుకుని వెళ్ళేట్టు. . . అరే, ఆ సూపర్నెంటు, మగవాడయ్యుండి కూడా అసలు తన మొర ఆలకిస్తేనా! ఎంత ఘోరం! . . . ఎంత అన్యాయం. . . ఏదో మేలు చేయబోతే . . . ఇదా తనకు ప్రాప్తించిన ఫలితం? తన విక్షుబ్ధ హృదయాన్ని సంబాళించుకోవడం అసాధ్యమనిపిస్తే, అలా విచారంతో కొట్టుమిట్టాడుతూ రెండు చేతులతో కణతలు పట్టుకుని అలా కుర్చీలో వాలిపొయ్యాడు.

సావిత్రికూడా అలానే . . . చెయ్యలేదు! కాకపోతే తనివితీరా నవ్వుకుంది. మరి, ఒక నెల రోజులకు సరిపడా ఆనందాన్ని ఒక్క రోజులో కొనుక్కోగలిగిందామె!. 'లేకపోతే . . . తనకోసం ఎందరు పడిగాపులు పడడం లేదు. . . ఎందరు తన ఆ చిరునవ్వుకోసం ఆరాటపడడం తను గమనించలేదు! — నీటుగా తయారై వస్తాడు, బుద్ధిమంతుడిలా తన ఎదురుగుండా కూర్చుంటేమానె, ఆ పేపరడ్డం పెట్టుకోవడమేమిటసి! తన అందా న్నెవరన్నా కొరుక్కుతింటారని అంత భయమా? . . . ఎంత నిరసనగా చూచాడు తనని . . . ఇప్పుడు తెలుసుకుని ఉంటాడు సావిత్రంటే ఏమిటో . . . అబ్బా, ఎంతగర్వమూ!' అని అదే ధోరణిలో ఏవేవో ఊహాలోకాల్లో తేలిపోతూంది సావిత్రి మానసం.

• • •

"క్షమించాలి . . . తరవాత . . . మీ నటనా కౌశలానికి నా జోహార్లు!" అన్నాడు చంద్రం అర్ధాంతరంగా ఆ మరునటిరోజు ఉదయాన ఆఫీసుకి వెళ్ళే కుమారి సావిత్రి దారి కడ్డం నిలుస్తూ — ముఖాన చలనమనేది లేకుండా.

"ఏమంటున్నారు? . . ఎవరితో మీరు మాట్లాడుతూంట!" అంది సావిత్రి — ఈ హఠాత్సంఘటనకు ఒక్కసారి ఒళ్ళు జలదరించినా కప్పిపుచ్చుకుంటూ.

'మీతోనే సావిత్రిగారూ . . . క్లుప్తంగా ముగిస్తాను; మొదట మిలా ఒక భూమిక తయారు చేసుకుని సంభాషణ కొనసాగించడం నాకు చాతకాదు. . . సూటిగా రెండు మూడు మాటలడుగుతాను, కోపం ఉపసంహరించుకుని జవాబు లియ్యాలి?" అన్నాడు చంద్రం, నిటారుగా నుంచుంటూ.

అందుకు తయారుగా ఉన్నట్టే, చిరాగ్గా అంది "అది అసంభవం. . . దారి తొలగండి . . . అడ్డమైన వాళ్లతోటి మాట్లాడుతూ నుంచోడానికి మేమేదో తయారుగా ఉంటామని మీరు భావిస్తే చాలా 'పూలిష్'గా బిహేవ్ చేస్తున్నారన్నమాటే."


"సావిత్రిగారూ . . ." అన్నాడు పొంగే ఉద్రిక్తతనణచుకుంటూ.

"మాట్లాడుతూ నుంచోడానికి మీకు సిగ్గు . . . అభిజాత్యం లేకపోతే . . . మాకు ఉన్నై . . . ఇది రోడ్ అని గుర్తుంచుకుని మరి ఎవరి దగ్గిరకన్నా వెళ్లి మేనర్స్ నేర్చుకోండి . . ." అంటూ రయాన వెడలింది . . . సావిత్రి నిర్విణ్ణుడైన చంద్రాన్ని ఒంటరివాణ్ణిచేస్తూ.

తలవంచుకుని . . . భారంగా అడుగులువేస్తూ, మిగతా గుమాస్తాలంతా తనను వేలెత్తి చూపుతూ ఏమేమో చెప్పుకుని నవ్వుకుంటూంటే, నిస్త్రాణచిత్తుడై సెక్షను చేరుకున్నాడు . . . అలానే . . . అదే విధంగా ఆ అమ్మాయి సీటుకూడా దాటుతూంటే . . . "పాపం . . . మజ్నా!" అని లీలగా . . . లయగా అబ్బాయి కర్ణాలను మేల్కొలిపితే ఖిన్న వదనుడై తనసీటాక్రమించాడు, సంక్రమించిన పరితాపాన్ని చిరాగ్గా ముందున్న ఫైల్సు దుమ్ము దులపడంలో చూపుతూ. ఒక్క నిమిషం కళ్లు మూసుకుంటే. . . ఎదురుగుండా చిలిపిగా తన్నుచూసి నవ్వుకుంటూన్న సావిత్రి! 'నీ . . . ఎంత కపటివి నువ్వు. . . నీ హృదయం పాషాణం కంటే కఠినమైందా సావిత్రీ! అమాయకుణ్ణి . . . పైగా నీ జోలెత్తని వాణ్ణి. . . కనీసం నీ వంక చూడ్డమంటేనే భయపడేవాడిని . . . నన్నిలా ఏడ్పించడం నీకేమి సబబు . . . అది నీకేమి సంతృప్తి నిస్తుంది!' అని అనుకుంటూ, దీర్ఘంగా నిట్టూర్చుతూ చేతికందిన ఫైలు విప్పాడు చంద్రం.

• • •

క్షణాలు, నిమిషాలుగా — నిమిషాలు గంటలుగా, మరి గంటలేమో దినాలుగా — వడివడిగా దొర్లిపోతున్నాయి . . . అని చంద్రం వదనమే ఫక్కున నవ్వినట్టు చెబుతోంది. తుష్కించిన ముఖం, పెరిగిన గడ్డం, కళావిహీనమైన నయనాలు — సంస్కారం లేక నొసటితో సయ్యాట లాడుకునే ఆ ముంగురులు. . . . ఈ విధమైన చంద్రాన్ని చూస్తుంటే "పాపం . . . భగ్న ప్రేమికుడు!" అని విచారించిన వారున్నారు, మరి వీపుమీద తాటాకులు కడుతున్న వాళ్ళూ ఉన్నారు. ముక్కుకు సూటిగా పోయే రకమేమో . . . మరి అభిమానమంటే అంత మెండుగా భావించే రకమాయిరి — అతని మానసమేమో అందిన దుష్కీర్తి తాలకు కలుషిత మవుతే . . . జరిగిన సంఘటనల మీది ఆలోచనలతో కొట్టుమిట్టాడుతూ, సంక్రమించిన పరాభవానికి తాను నిర్దోషినని ఎలా నిరూపించుకునేది? మరి . . . తదుపరంగా సావిత్రికెలా బుద్ధిచెప్పాలి? — ఇవే ఆలోచనలతో కాల గమనాన్ని కూడా గ్రహించలేని స్థితికి వచ్చాడు . . . పాపం మరి సున్నిత హృదయుడు కదూ!



కొప్పున్న 'విసించింది!' ఇంకా తన కళ్లల్లోకి సూటిగా . . . నిశ్చలంగా, నమ్మలేనట్లు చూస్తూన్న చంద్రం చూపులతో పోటీపడలేక వెంటనే తలవంచుకుంది సావిత్రి — మునిపంటితో అదురుతూన్న క్రింది పెదవిని నొక్కిపడుతూ!

కాని, సావిత్రి పడుతూన్న పై అవస్థను గమనించి సామర్థ్యంతోనేమి . . . లేక ఆమె అదృష్టమా అని గాని — ఎలాగైతేనేం తేరుకున్న చంద్రం — "మీరా . . . మీరు . . . ఇక్కడ . . ." అన్నాడు కేవలం గొణుకుతూన్నట్లు . . .

"అరే . . . ఇంకా అలా నుంచున్నారేం . . . రండి కూర్చోండి . . ." అన్నాడు చిన్నగా నవ్వుతూ లేచి మంచుని.

ఆ చిరు దరహాసానికి . . . మరి తాను ఊహించని దానికి భిన్నంగా ఉన్న అతని ప్రవర్తనకు మరింత విస్తుపోతూ, ఎలా — ఏమి మాట్లాడాలో కూడా అసలే తోచకపోతే, తలఎత్తి ఒక్కక్షణం చంద్రం కళ్లల్లోకి పరీక్షగా చూచింది సావిత్రి.

"ఎందుకో ఉపేక్షిస్తున్నారులా ఉంది . . . ప్లీజ్ . . . కూర్చోండి . . ." అని చంద్రం తన వినయిస్తూంటే — అతని సహృదయతను తనెంత నీచంగా — మరింకెంత అల్పంగా . . . ఆకతాయితనంగా అంచనావేసింది ఊహిస్తూంటే పొంగివచ్చే కన్నీటి నాపుకునేందుకు వ్యర్థప్రయత్నంచేస్తూ — "చంద్రం గారూ . . . నన్ను . . . క్ష . . . మించ . . . గలరా . . ." అంది జీరబోయిన గొంతుతో సావిత్రి!

# ప్రేమించిచూడు

(28 వ పేజి తరువాయి)

అలా ప్రారంభమైన వారి పరిచయం ఆరువారాల్లో అలా — అలా పెరిగి అంతంతై — చల్లని పిల్లగాలిలో షికార్లు కొట్టేంతవరకూ నిర్విఘ్నంగా కొనసాగుతూ వస్తే, ఒక సంధ్యాసమయాన . . . పసుపు పచ్చని నీరెండ ఎర్రని రోజా పుష్పాలను మరింత భాసింప చేస్తూంటే . . . పచ్చని ప్రకృతేమో కొంగ్రొత్త కళుకుల నాపాదించుకుని లాలనగా తలలూపుతూంటే— పబ్లిక్ గార్డెన్సులో షికార్లుకానిస్తూ, చటుక్కున అప్పటివరకూ మరిచిపోయిందేదో అర్థాంతరంగా జ్ఞాపకానికి వచ్చిన వాడిలా, తటాలున చంద్రం ఆగిపోతే. . . అయోమయంగా అతనివంకే చూస్తూన్న సావిత్రిని కొంటెగా చూసి, సన్నగా నవ్వుతూ ఏదో పొడుపు కథ వేసేలా ఊరిస్తూ అన్నాడు — "మరి . . . చందమామ రాకతో సముద్రంలోని అలలెందుకనలా ఉవ్వెత్తున మిడిసి పడతాయి? . . . కొలనులోని కలువలెందు కంత మనోహరంగా వికసిస్తాయి . . . పరి, అప్పటివరకూ బెట్టుచేస్తూ స్తంభించిన పవనమెందుకనలా చల్లగా . . . ఆహ్లాదకరంగా వీస్తుంది . . .!"

పక్కనున్న ఓ లేత రోజా కొమ్మను మన్నితంగా పట్టుకుని, మెడలోని సన్నని, నాజూకైన గొలుసును ఎర్రని తన పెదాల మధ్య బంధించి, చిన్నగా నవ్వుతూ — "అయిందా . . . ఇంకా ఏమైనా అనుమానాలున్నయ్యా!" అంది సావిత్రి, కొంటెగా, వాలుగా చూస్తూ.

"అషా . . . అదికాదు సావిత్రి . . . ఆ అభినాభావ సంబంధంలోని రహస్య మేమిటాని నా . . .!"

"చాల్లెండి, మీరూ . . . మీ అనుమానాలూను. . . . అవి ఎట్లాగుంటే మనకేంగాని. . . మీరు మాత్రం కవులై, కథలువ్రాస్తే. . . బోలుడు పొగడ్తల నందుకునే వారేమో . . .!"

ఈ పొగడ్తలకే అయిపయిపోయిన కుమారుడు నేనే కవినైతే . . . నా హృదయ నివంచిని రాగమాలికలో బంధించి . . . నీ కోమల కంఠసీమనెప్పుడో అలంకరించి ఉండకపోమా . . .!" అని అచ్చం స్టేజీ పైని యాక్టరులా అభినయిస్తే, విరగబడి నవ్వుతూన్న సావిత్రి చుబుకాన్ని కొనవ్రేలితో ఎత్తి పట్టుకుని నిండుగా కళ్లల్లోకిచూస్తూ "నే నొక్క విషయం అడుగుతాను సావిత్రీ. . . పరిహాసం కాదు. . . నువు జవాబుచెప్పాలి . . ." అన్నాడు చంద్రం.

ఒక్కక్షణం ఇద్దరిమధ్యా నిశ్శబ్దం రాజ్యంచేస్తే — నిశ్చలంగా అతని చూపులతో చూపులు కలిపింది సావిత్రి.

"నిన్ను ప్రేమిస్తున్నాను . . . సావిత్రీ . . . నిజం . . . నువు నాకు కావాలి . . ." అని మత్తుగా . . . మార్దవం పుణికే స్వరంతో చంద్రం అంటుంటే సిగ్గుతో తలమునకలవుతూ, చిలిపిగా . . . చిన్నగా నవ్వుతూ చంద్రం కంపిస్తూన్న చేతిని తన చేతులలోకి తీసుకుంది సావిత్రి! ★

